# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

గురువారం
9.04.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి




మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు

## బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్

## మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న

జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి

## వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Regd.No. 914/2015

JSS

Journalists Sankshema Sangam

JOURNALISTS SANKSHEMA SANGAM

TELANGANA ANDHRAPRADESH
TRADE UNION



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# ఆరోగ్యశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సూపరింటెండెంట్




వాస్తవం : కామారెడ్డి ప్రతినిధి

బాన్సువాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయభాస్కర్ మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా రాష్ట్ర పురస్కారం అందుకున్నారు. బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉత్తమ ప్రతిభ చూపిన ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆసుపత్రులను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయగా అందులో బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అధికంగా ప్రసవాలు జరగడంతో ఉత్తమ ఆసుపత్రిగా ఎంపిక చేసిన విషయం విధితమే. హైదరాబాదులోని రవీంద్రభారతిలో బాన్సువాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డిసిహెచ్ఎస్ డాక్టర్ విజయభాస్కర్ అవార్డును అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాన్స్వాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు మరిన్ని వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు.అవార్డు మరింత బాధ్యతను పెంచిందని మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు.

# దేవుని తండాలో పశు వైద్య శిబిరం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం దేవుని తండా గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.స్థానిక సర్పంచ్ భూక్యా మోహన్ సమక్షంలో పశువైద్య శాఖ అసిస్టెంట్ మౌనిక , బాలకృష్ణ, నవీన్ ,గణేష్ వైద్య సిబ్బంది పశువులకు చికిత్సలు చేశారు. ముందున్న వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి, ఇతర సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా ఈ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని పాడి రైతులుఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ గేదెలకు,ఆవులకు టీకాలు వేయించుకోవాలి సూచించారు.ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది,పాడి రైతులు పాల్గొన్నారు.ద

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మధుసూదనాచారి




వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నాయకులు, తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# జానారెడ్డి కుటుంబంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

## టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య



వాస్తవం : మాడుగులపల్లి

రాష్ట్రంలో 40 ఏళ్లుగా సుదీర్ఘ రాజకీయంలో ఉన్నటువంటి కుందూరు.జానారెడ్డి కుటుంబం పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ చేస్తున్నటువంటి అసత్య ఆరోపణలు సరైనవి కావని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య బుధవారం మండలంలోని ధర్మపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ కాలంలో కుందూరు జానారెడ్డి కుటుంబం నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మొదటినుంచి పనిచేస్తుందని కుందూరు జానారెడ్డి ఇద్దరు కుమారులు నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మరియు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు.రఘువీర్ రెడ్డిలు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే జానారెడ్డి కుటుంబం పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వమే గంజాయి మరియు డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతుంటే ఎమ్మెల్యే పై కాంగ్రెస్ కార్యకర్తలపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు ఏమి కావాలో అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి ఇచ్చిన 6 గ్యారంటీలను సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు దాదాపు అన్ని అమలు చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్తున్నారని సర్పంచ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచినప్పటికీ అది చూసి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఉనికి లేదని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుంటే నియోజకవర్గంలో నోముల భగత్ కుమార్ తన ఉనికిని కాపాడుకోవడం కోసం జానారెడ్డి కుటుంబం పై అవినీతి ఆరోపణలు చేయడం సరైనది కాదని జానారెడ్డి కుటుంబం చేస్తున్న అభివృద్ధి నియోజకవర్గ ప్రజలకు తెలుసునని నోముల భగత్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజక వర్గానికి చేసింది ఏమీ లేదని ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్ ఆరోపణలు చేసేటప్పుడు నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, సర్పంచ్ కొత్త దశరథ, చింతరెడ్డి సైదిరెడ్డి, చింతరెడ్డి భాస్కర్ రెడ్డి, కొండేటి శంకర్,పగిళ్ల వెంకటేశ్వర్లు, కాటేపల్లి వెంకన్న, యువజన నాయకులు కొండేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిషన్‌లో ఉత్తమ సేవలకు వెంకటేశంకు అవార్డు



వాస్తవం : అందోల్

జోగిపేట మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న జోగిపేట పట్టణానికి చెందిన ఔట్ సోర్సింగ్ ఎలక్ట్రిషన్ ఉద్యోగి గొర్లకాడి వెంకటేశంకు ఉత్తమ సేవలకు అవార్డు దక్కింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో మంగళవారం జరిగిన ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డును వెంకటేశం అందుకున్నారు. ఎలక్ట్రిషన్ ఉద్యోగిని అభినందించి ఆరోగ్య శాఖ కమిషనర్ అజయ్ కుమార్ అవార్డును అందించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య ఆసుపత్రిలో 76 మంది ఎలక్ట్రిషన్ ఔట్ సోర్సింగ్ గా విధులు నిర్వహిస్తుండగా , అందులో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న గొర్లకాడి వెంకటేశ్‌శంకు ఏకైక వ్యక్తికి ఉత్తమ అవార్డు రావడం గర్వకారణం. ఈ సందర్భంగా ఔట్ సోర్సింగ్ ఎలక్ట్రిషన్ ఉద్యోగి గురించి గొర్లకాడి వెంకటేశం మాట్లాడుతూ ఈ ఉత్తమ పురస్కార అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు,వైద్య కమిషనర్ అజయ్ కుమార్‌కు,విధుల పట్ల ప్రోత్సహించిన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సౌజన్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వెంకటేశం అన్నారు.మరింత బాధ్యతగా ఎలక్ట్రిషన్‌లో తన విధులను నిర్వహిస్తానన్నారు.

# కాటారం పీహెచ్‌సీ, సబ్ సెంటర్లలో సేఫ్ మదర్ హుడ్ డే నిర్వహణ



వాస్తవం : కాటారం

కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రాల్లో ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా “సేఫ్ మదర్ హుడ్ డే” నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మౌనిక గర్భిణీలు మరియు బాలింతలకు తల్లి ఆరోగ్య సంరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు.గర్భధారణ ప్రారంభం నుంచే పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు వాడాలని, ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ మందులు వాడకూడదని తెలిపారు. గర్భిణీలు 12 వారాల లోపు మహిళా హెల్త్ అసిస్టెంట్ల వద్ద నమోదు చేసుకోవాలని, వైద్యుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు.వేసవి కాలంలో ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. చిన్నపిల్లలను ఎండలోకి తీసుకెళ్లకూడదని, డీహైడ్రేషన్ నివారణకు ప్రభుత్వ ఓఆర్ఎస్ ప్యాకెట్లనే వినియోగించాలని తెలిపారు. అన్ని సబ్ సెంటర్లు, పీహెచ్‌సీల్లో ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు.పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలను క్రమం తప్పకుండా వేయించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి టీకా ఏ వ్యాధులను నివారిస్తుందో కూడా వారికి స్పష్టంగా అవగాహన కల్పించారు.కాన్పుల మధ్య కనీసం మూడు సంవత్సరాల విరామం ఉండాలని, కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని సూచించారు. కండోమ్స్, అంతరా ఇంజక్షన్, ఛాయా మాత్రలు, కాపర్ టీ, ఎమర్జెన్సీ పిల్స్ వంటి గర్భనిరోధక పద్ధతులను ఉపయోగించాలని తెలిపారు. అంతరా ఇంజక్షన్ మొదటి డోస్ తర్వాత మూడు నెలలకు రెండో డోస్ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. మౌనిక, డాక్టర్ తిరుపతిరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మహిళా హెల్త్ సూపర్వైజర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ వీణ పద్మావతి, జిల్లా ఎపిడెమిక్ టీం సభ్యుడు కాసర్తి రాజు, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ జై శ్యామల, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, పద్మ, సమ్మక్క, లలిత, రుక్సానా, ఇమ్మానియేల్, వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన

### కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకునేది సిఐటియునే

### కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాల్సిందే

### సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

### బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ యూనియన్ అభినందన సభ



వాస్తవం : సంగారెడ్డి

కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కులు రక్షించుకుంటామని, కార్మికులను కంటికి రెప్పలా కాపాడేది సీఐటీయూనే అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో జరిగిన బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ యూనియన్ అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి చుక్క రాములు హాజరై మాట్లాడారు మెరుగైన వేతన ఒప్పందాలు, కార్మికులకు సౌకర్యాల సాధన సీఐటీయూతోనే సాధ్యమన్నారు. కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాల్సిందేనన్నారు. నిత్యావసర ధరలు పెరిగినా కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదని అన్నారు. పెరిగిన ధరలతో ఒక్కొక్క కార్మికులపై మోయలేని భారం పడుతుందనన్నారు. రాష్ట్రంలో 8 గంటల పనివిధానాన్ని 10 గంటలకు పెంచటం, మహిళలతో రాత్రివేళ పనిచేయించే అవకాశం కల్పించటం వంటివి లేబర్ కోడ్ల అమలులో భాగమేనని వివరించారు. ఈ నేపథ్యంలో కార్మికులు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అన్నారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యకులు, యూనియన్ అధ్యక్షుడు బి.మల్లేశం, యూనియన్ గౌరవ అధ్యక్షుడు ప్రవీణ్, కార్యదర్శి శ్రీనివాస్, యూనియన్ నాయకులు జనార్దన్, సంజీవరావు, శ్రీనివాస్, వీరేశం, రమేష్, సాయిలు, నర్సింగ్ రావు, వీరేశం గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ చరిత్ర పూర్తి స్థాయిలో రికార్డు చేయాలి

### కరపత్రం ఆవిష్కరణ



వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటికీ తెలంగాణ మలిదశ ఉద్యమ చరిత్ర గ్రామస్థాయి నుండి పార్లమెంటు వరకు జరిగిన మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని, తెలంగాణ రచయితలు నవలలు, కథలు, వ్యాసాల రూపంలో రాసినప్పటికీ ఇంకా మారుమూల పల్లెల వరకు సబ్బండ వర్ణాలు చేసిన ఉద్యమాన్ని పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని తెలంగాణ వివేక రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వాసరవేణి పరశురాం కోరారు.సిరిసిల్లలో సామాజిక సేవకులు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సిలుముల జయవర్ధన్ పై రాసిన కరపత్రాన్ని వారి తల్లి సిలుముల నాగమల్లవ్వ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాసరవేణి పరశురాం మాట్లాడుతూ...రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చరిత్ర రాస్తున్నానని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రజలంత ఏకమై కదిలి సాధించుకున్నారని, అది గర్వ కారణం అన్నారు. కవులు, రచయితలు, మేధావులు అందరు తెలంగాణ రాష్ట్ర ఉద్యమం పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిలుముల నాగమల్లవ్వ , తెలంగాణ విరసం అధ్యక్షుడు డాక్టర్ వాసరవేణి పర్శరాములు, సామాజిక కార్యకర్త వేముల మార్కండేయులు, సిలుముల జయవర్ధన్, నగునూరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఒత్తిళ్లకు భయపడే దాన్ని కాను అంటున్న సుద్దాల సర్పంచ్ డోంగిరి స్వప్న ఎన్ని ఎత్తులు వేసినా నేను శివంగిని



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

నేను సర్పంచ్ గా గెలిచిన నుంచీ. నా మీద కక్ష సాధించాలని చూసే వాళ్లు కూడా నా ప్రజలే నని మర్చిపోతున్నారు నేను సుద్దాల శ్రీరామనవమి రోజు నేను చేసే పనులను బట్టి నాకంటే పెద్ద పెద్ద వాళ్ళు నన్ను అభినందించి నన్ను ఆరాధించడం మీకు ఇష్టం లేదనుకుంటా కానీ నేను మీ సర్పంచ్ అనే మాట గుర్తుపెట్టుకోండి మన అందరం కలిసి మన ఊరుకి ఏమి కావాలో ఏమి చేయాలో మనందరం కలిసి నిర్ధారించుకొని మన ఊర్లకు అవసరమొచ్చిన పనులు. రోడ్లు కానివ్వండి డ్రైనేజీలు కావాలని. ఇంకా వేరే ఏమన్నా సమస్యలు ఉన్న నాకు చెప్పండి. నాతోని కలిసి పని చేయండి అయినంత మటుకు నేను మీకు సపోర్టుగా ఉంటాను కానీ వేరే వేరే సమస్యల్లో దోసెయ్యాలని చూడకండి నేను ఇసుక నా ఇంటికో నేను అమ్ముకోవటానికొ వాగు నుంచి ఇసుక తీయడం లేదు ఇన్ని సంవత్సరాల నుంచి ఎంతోమంది సర్పంచులు నాకంటే పెద్దవాళ్లు వాళ్లంటే నాకు గౌరవం ఉంది గ్రహించాలి. మీతోటి అయినంత మట్టుకు.పనులు చేయించారు నేను కాదంట లేదు అయినా కూడా మన ఊరు రోడ్లు ఎలా ఉన్నాయి అందరికి తెలిసిన విషయమే అందుకే నేను ఇసుక రోడ్డుకు డ్రైనేజీలకు నేను వాడుతున్నాను మీ అందరికీ తెలిసిన విషయమే అందరూ చూస్తూ ఉండగానే నేను చేయించే.పనులలో సహకరించండి ఇంతకంటే నేను ఏమి చెప్పలేను అన్నదమ్ముల అక్కచెల్లల్లా అందరము కలిసి మెలిసి.ఉందాం నాకు ఎవరు మీద దేశంగాని కోపము కాని లేదు ఇది గ్రహించండి

## స్వాతంత్ర పోరాటాన్ని మలుపు తిప్పిన రియల్ హీరో బంకించంద్ర ఛటర్జీ వర్ధంతి



వాస్తవం : వేములవాడ

బెంగాలి సాహిత్య పితామహుడు, వందేమాతరం గీతా సృష్టికర్త బంకించంద్ర ఛటర్జీ 132 వవర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఛటర్జీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. బంకించంద్ర చటర్జీ జీవన చరిత్ర, దేశ స్వాతంత్రం పై పోరాటం, వందేమాతరం గేయం సృష్టికర్త ను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శెట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు



### రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీ రావు ప్రారంభించారు. గ్రామపంచాయతీ సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ప్రజల సౌకర్యార్థం దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.త్వరలో ప్రధాన రహదారిలో మరొక చలివేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్,వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కలవేన రవి,స్థానిక నాయకులు కేక్కర్ల మోహన్,వట్టం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాల ద్వారా విద్యుత్ సేవలు ప్రజలకు సులభం



### సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి బిక్షపతి

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ సేవలను మరింత సులభతరం చేసి, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో కొత్త విద్యుత్ కనెక్షన్ సహా పలు సేవలను ఇప్పుడు మీ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి బిక్షపతి తెలిపారు.సిరిసిల్ల పట్టణంలోని మీ సేవ కేంద్రాన్ని బుధవారం సందర్శించిన బిక్షపతి అక్కడ జరుగుతున్న దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. వినియోగదారులు ఇకపై విద్యుత్ కార్యాలయాలకు తిరుగడం లేకుండా, అన్ని సేవలను ఒకే చోట సులభంగా పొందే విధంగా ఈ వ్యవస్థను రూపొందించామని పేర్కొన్నారు.ఇప్పటివరకు విద్యుత్ సంబంధిత సేవల కోసం వినియోగదారులు కార్యాలయాలకు వెళ్లాల్సి రావడం వల్ల సమయం, శ్రమ, వ్యయం పెరిగేవని, ఈ కొత్త విధానంతో ఆ ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని స్పష్టం చేశారు.

# ఎం.పి.ఓగా పదోన్నతి పొందిన కార్యదర్శి సుమన్‌కు ఘన సన్మానం

వాస్తవం : జైపూర్

జైపూర్,... మండలంలోని ఇందారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి సుమన్ గారికి ఎం.పి.ఓ (పీఆర్)గా పదోన్నతి లభించిన సందర్భంగా గ్రామస్థులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ శాలువాతో సుమన్‌ను సత్కరించి, పూలమాల వేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఫయాజ్ మాట్లాడుతూ, సుమన్ గ్రామ అభివృద్ధి పనుల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు ఈ పదోన్నతి లభించడం ఆనందకరమన్నారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి పారదర్శకంగా విధులు నిర్వహించడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల అమలులో సుమన్ కీలక పాత్ర పోషిస్తూ గ్రామానికి సేవలందించారని పేర్కొన్నారు. ఆయనకు వచ్చిన పదోన్నతి మరింత ఉన్నత స్థానాలకు దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం



చేశారు.పదోన్నతి పొందిన సుమన్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి సహకరించిన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో పనిచేస్తూ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

వాస్తవం : జైపూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జైపూర్‌లో 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ (హ్యూ) టీకా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కూన భాస్కర్ మండల తహసీల్దార్ వనజా రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, హెచ్‌పీవీ వైరస్ వల్ల వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ముందస్తుగా నివారించడానికి ఈ టీకా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా బాలికలు 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సులో ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైద్యాధికారులు డా. అనిల్ , డా. ముస్తఫా పాల్గొని టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ కూన భాస్కర్ గారు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి బాలిక ఈ టీకాను తీసుకో



వాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తహసీల్దార్ వనజా రెడ్డి కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించి, ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఖఇఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని బాలికలకు టీకాలు అందజేయడం కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# ఇందారం పీహెచ్‌సీలో సురక్షిత మాతృత్వం కార్యక్రమం

వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సురక్షిత మాతృత్వం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ, తల్లి-శిశు సంక్షేమం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గర్భిణీలకు సమతుల ఆహారం, అవసరమైన వైద్య పరీక్షలు, గర్భధారణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రసవానంతర సంరక్షణపై అవగాహన కల్పించారు. ప్రమాదకర గర్భధారణలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని వివరించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ మహమ్మద్ ఫయాజ్, ఉపసర్పంచ్ శ్రీ ఎల్కటూరి శివ, వార్డు సభ్యులు పా




ల్గొన్నారు.కుందారం మెడికల్ ఆఫీసర్లు శ్రావ్య, నవ్య, జ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా,ఆశ కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వాస్తవం : మాడుగులపల్లి

నిడమనూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం పిపిసి కన్వేకల్ సెంటర్ ను మాడుగులపల్లి మండలం ధర్మపురం గ్రామంలో బుధవారం నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య లు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోస పోకూడదని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆఫీసర్ మహమూద్ అలీ, మానిటరింగ్ ఆఫీసర్ జ్యోతి,ఏఎంసీ సెక్రటరీ చందర్ రావు, సీఈఓ జానయ్య, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ చింతరెడ్డి భాస్కర్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జి



సైదిరెడ్డి, చింతరెడ్డి సైదిరెడ్డి, చింతరెడ్డి యాదగిరి రెడ్డి, బారెడ్డి రామాంజిరెడ్డి, గద్దల శేఖర్, తుమ్మల బక్కారెడ్డి, కొండేటి నరసయ్య, రైతులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ



వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు.వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని డిఎస్పీ పేర్కొన్నారు.ఈసందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ....ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పలు గ్రామ పంచాయతీలలో చలివేంద్రముల ఏర్పాటు



వాస్తవం : రామగిరి

బుధవారం రామగిరి మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో చలివేంద్రములు ఏర్పాటు చేశారు.జడ్పీ సీఈవో,డిపిఓ ఆదేశాముల మేరకు ఎండలు ముదురుతున్నందున ప్రయాణికులు,బాటసారులకు త్రాగునీటి సదపాయం కల్పించడానికి గ్రామ పంచాయతీ పరిధిలోని బస్టాండ్,రోడ్డు ప్రక్కన ,గ్రామ కూడళ్లలో చలివేంద్రములు ఏర్పాటు చేశారు.అలాగే ఆదివారంపేట,బుధవారం పేట,సుందిళ్ల,ముస్త్యాల,నవాబుపేట,రత్నాపూర్ గ్రామాలలో చలివేంద్రములు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బద్రి శైలజా రాణి,సర్పంచ్ వనం రాంచందర్ రావు,పంచాయతీ కార్యదర్శి సతీష్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వాస్తవం : మాడుగులపల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఇండ్ల వెంకటయ్య 1, 24,000 వేల రూపాయలు, కట్ట వెంకటరెడ్డి 60,000 వేల రూపాయలు,తగుళ్ల శిరీష 32,500 వేల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆర్గూరి నరేష్, మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంలనరసింహ, కట్టా సిద్ధార్థ రెడ్డి, వార్డ్ మెంబర్స్ మాడుగుల జానకి రామ్,సుధీర్, మరియు గణేష్ రెడ్డి, యాదగిరి,చలరాజ్, దర్శనం వెంకటయ్య పాల్గొన్నారు.

# రెండేళ్లలో నియోజకవర్గానికి 7 వేల ఇందిరమ్మ ఇండ్లు

**గ్రామాల్లో అర్హులైన ప్రతి పేదకి మంజూరీ చేస్తాం**
**సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 5 కోట్ల 41 లక్షల మంజూరి**
**రైతు భరోసా కింద రూ 9 వేల కోట్లు**
**అందించిన కాంగ్రెస్ సర్కార్**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేస్తామని, ఇప్పటికే రెండు విడతలుగా కాంగ్రెస్ ప్రభుత్వం 7 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం గజ్వేల్ మండలం బెజగామలో సర్పంచ్ నకిర్తి గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ నాయకులు నాయిని యాదగిరి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డితో కలిసితో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రేకుల ఇంటిలో ఉన్న లబ్ధిదారు



డు నరహరి కుటుంబం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. అయితే పేద వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తుండగా, గజ్వేల్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చారిత్రాత్మక నిర్ణయాలు సీఎం రేవంత్ రెడ్డి సొంతం కాగా, ఏకకాలంలో రూ 2 లక్షల పంట రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. అంతేగాకుండా సీఎం రేవంత్ రెడ్డి రూ 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయగా, ప్రతిపక్షాల నోర్లు మూతపడినట్లు ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పంట కొనుగోలు చేస్తుండగా, సన్నధాన్యానికి రూ 500 బోనస్ రైతుల ఖాతాలలో జమ చేసినట్లు గుర్తు చేశారు. కాగా యూరియా పక్కదారి పట్టకుండా, అక్రమాలు అరికట్టేందుకే పంపిణీపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ 5 కోట్ల 41 లక్షలు మంజూరీ చేసినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సర్పంచులు వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, ప్రశాంత్, మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సమీర్, నేతలు శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, మహమ్మద్ అజ్గర్, నక్క రాములు, జాకీర్, కొండల్ రెడ్డి, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐదు రోజుల పసికందు మృతి

**వైద్యుల నిర్లక్ష్యమే అంటూ కుటుంబ సభ్యుల ఆందోళన**

వాస్తవం: వేములవాడ

వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐదు రోజుల పసికందు బుధవారం మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన చింద్రవేణి అనూష అనే గర్భిణి డెలివరీ కోసం ఏరియా ఆసుపత్రికి రాగా ఐదు రోజుల క్రితం వైద్యులు కాన్పు చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతో బాబు మృతి చెందాడంటూ అనూష కుటుంబీకులు ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ....ప్రసూతి కోసం ఏరియా ఆసుపత్రికి తీసుకురాగా వైద్య అధికారులు డెలివరీ చేసినప్పటినుండి సరైన వైద్య సేవలు అందించలేదని, వైద్యుల నిర్లక్ష్య



కారణంగానే తమ బాబు మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల పైన తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అయితే బాబు పుట్టిన నాటి నుండి బాగానే ఉన్నాడని, మెరుగైన వైద్యం అందించామని, అయితే అకస్మాత్తుగా వచ్చిన ఇన్ఫాంట్ సింద్రోమ్ వల్ల ఇలా జరిగి ఉండవచ్చునని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని, పోస్ట్ మార్టం చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నామని, ఇందులో తమ నిర్లక్ష్యం ఏమి లేదని పిడియాట్రిక్ ఇంచార్జి డాక్టర్ సుహాసిని స్పష్టం చేశారు.వరుస వివాదాల్లో ఏరియా ఆసుపత్రి ఇదిలా ఉండగా వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఏరియా ఆసుపత్రి రోజుకో వివాదంలో చిక్కుకుంటున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో సైతం డెలివరీ కోసం ఓ మహిళ ఏరియా ఆసుపత్రికి రాగా వైద్యులు లేరంటూ వెనక్కి పంపిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన విషయం తెలిసిందే. దానికి ముందు పసికందులు ఒక్కరు, ఇద్దరు మృతి చెందిన ఆనవాళ్లు ఉన్నాయి. ఇలా ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం రోజుకోటి బయటపడుతూనే ఉన్న తరుణంలో ఆసుపత్రి సేవలపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# టేకుమట్లలో ఎంపీవో తనిఖీ

**పారిశుధ్యం, పన్నులు, రికార్డులపై కఠిన ఆదేశాలు**

వాస్తవం : జైపూర్

మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు టేకుమట్ల గ్రామపంచాయతీని యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా తనిఖీ చేసి పలు కీలక సూచనలు చేశారు.గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధంగా ట్రాక్టర్లకు గన్ని సంచులు అమర్చాలని సూచించారు. అలాగే కంపోస్ట్ షెడ్‌లో వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టాలని పేర్కొన్నారు.ఇంటి పన్నుల వసూలును వేగవంతం చేసి ఈ



నెల 15వ తేదీ నాటికి 100 శాతం వసూలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించి, అప్డేట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ లైసెన్సులను తక్షణమే రీన్యువల్ చేయాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న ఆర్‌టీఐ దరఖాస్తులకు వెంటనే సమాధానాలు ఇవ్వాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయం 9 గంటలలోపు పీఎస్ యాప్‌లో హాజరు నమోదు చేసి, డీఎస్‌ఆర్ నమోదు చేయాలని సూచించారు.ఇదిలా ఉండగా, టేకుమట్ల గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌పై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు స్థలాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న హద్దు రాళ్లను గ్రామపంచాయతీ సిబ్బందిచేత తొలగింపజేశారు.ఈ తనిఖీలో సర్పంచ్ బల్ల వెంకటేష్, ఉప సర్పంచ్ గోనె ప్రవీణ్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి ఆర్. శ్రావణి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జోగిపేట డి ఈ కార్యాలయం ముందువిద్యుత్ సంస్థ ఉద్యోగుల సమ్మె

వాస్తవం : అందోల్

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసంలి టీ.వీ.ఏ.ఈ. జేఏసీ రి తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె సైరన్ మోగింది బుధవారము జోగిపేట్ డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె నిర్వహిం చారు. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్ఇబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని. ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని ,



మీటర్ రీడింగ్ వర్కర్లను, పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని ప్రభుత్వాన్ని జోగిపేట్ డివిజన్ విద్యుత్ కార్మికుల ఎస్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ వెంకట్ నాయక్ , జేఏసీ జిల్లా కన్వీనర్దుర్గ్య నాయక్ డిమాండ్ చేశారు.కార్మికులకు మద్దతుగా కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అనంతరం యాజమాన్యం ప్రభుత్వం కరెంట్ కార్మికుల కు న్యాయమైన హక్కులు ఇవ్వడానికి వెనుకడవద్దాన్ని 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో నుండి వచ్చి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకుఏపీ ఎస్ ఈ బిరూల్స్ వర్తింప జేయాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రంజిత్, జోగినాథ్ రాజేందర్ సాయిలు పవన్ నాగరాజు, మల్లేశం, సుధాకర్ హరికృష్ణ,సురేష్ వసీం ,ముక్తార్ పాషాతదితరులు పాల్గొన్నారు.

# రెడ్ సెల్యూట్ కామ్రేడ్



## సిపిఐ మాజీ శాసన సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

వాస్తవం వీర్నపల్లి

వీర్నపల్లి మండలకేంద్రంలో ఇటీవలే మరణించిన సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్యకు సీపీఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి గారు ఘన నివాళులు అర్పించారు అంజయ్య చిత్ర పటానికి పూల మాల వేసి జోహార్లు అర్పించారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... జంగం అంజయ్య కడవరకు పేదలకోసం కొట్లాడినా వారని అన్నారు ఇలాంటి వారిని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నా రు.ఎన్నో ప్రజా ఉద్యమాల్లో అలుపెరగాని పోరాటం చేశారాని అన్నారు,అంజయ్య భౌతికంగా దూరం అయినా తన ఆశయాలు మనతోనే ఉన్నాయని అన్నారు అమరవీరుల ఆశయా సాధనకై ప్రతి ఒక్కరు ముందుండి పోరాడాలని అన్నారు అంజయ్య కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ అండ దండాలు ఇప్పటికి ఉంటాయని అన్నారు తన కుటుంబాని కి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న -అరుణ్ కుమార్,సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, సీపీఐ నాయకులు కదారి రాములు,ప్రజా గాయకులు గజ్జల అశోక్,మాట్లా అశోక్,ఏ మార్పిస్ నాయకులు కానపురం లక్ష్మణ్,భగవంతం సీపీఐ నాయకులు సిపిఎం నాయకులు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**బడ్జెట్‌లో దళితులకు 20 శాతం నిధులు కేటాయించాలి**

**ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు 50 శాతం వాటా ఇవ్వాలి**

**హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ డిమాండ్**



వాస్తవం : ఎల్కతుర్తి

దళిత హక్కుల పోరాట సమితి (ఐఎూ) రెండవ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను బుధవారం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎూ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్య్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్నా, దళితులు నేటికీ అన్ని రంగాల్లో వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాల ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లు మరియు అంశాలు నిధుల కేటాయింపు: రాజ్యాంగ స్ఫూర్తి మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో దళితులకు 20 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేటాయిస్తున్న అరకొర నిధులను కూడా ఇతర శాఖలకు దారిమళ్లిస్తూ దళితులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.నివాస వసతి: దేశంలో, రాష్ట్రంలో దాదాపు 80 శాతం మంది దళితులకు సరైన నివాసం లేదని, అందుకే రాబోయే ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు 50 శాతం వాటాను పారదర్శకంగా కేటాయించాలని కోరారు.సబ్ ప్లాన్ నిధులు: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద పెండింగ్‌లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేసి, దళితుల అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాసభల వివరాలు.తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ పట్టణంలోని పోచమైదాన్, అబ్బున్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలకు హన్మకొండ జిల్లాలోని ప్రతి గ్రామం మరియు మండల స్థాయి నుండి దళితులు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్రి శ్రీనివాస్, శనిగరపు రాజకుమార్, సిపిఐ మండల సీనియర్ నాయకులు తండ ముండయ్య, ప్రకాష్, రాజు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆర్జీ త్రీ అధికారులు

**బిజెపి నాయకుడు మొలుమూరి శ్రీనివాస్**



వాస్తవం : రామగిరి

బుధవారం రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్జీ త్రీ లో అధికారుల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయి సింగరేణి కార్మికుల క్వాటర్స్ లో వారి పిల్లలు కూతురు,కొడుకు,అల్లుడు ఉంటే మీరు ప్రైవేటు వారని చెప్పి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కరెంటు కట్ చేయడం,నీళ్ల కట్ చేయడం,కార్మికులకు పీనల్ రెంట్ వేయడం ఇది ఎక్కడి న్యాయం.సింగరేణి కంపెనీలో 11 డివిజన్లో ఎక్కడ లేని ఈ పద్ధతి ఇక్కడ చేయడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.అధికారులకు అడుగులకు మడుగులొత్తుతున్న యూనియన్ నాయకులు గుర్తింపు సంఘం,ప్రాతినిధ్య సంఘం కార్మిక కుటుంబాలను ఇబ్బంది పెడితే కూడా మాట్లాడకపోవడం బా ధాకరం.ఆర్జీ-త్రీ లో అనేకమైన సమస్యలు ఉన్న తాగునీ టి,శుభ్రత, కార్మికుల సంక్షేమం మరిచి కేవలం కార్మికులను ఇబ్బందులకు గురి చేసే విధంగా అధికారులు వ్యవహరించడం సరైనది కాదు.సింగరేణి ఆర్జీ-త్రీ లో ఉన్న జి.ఎం,పర్సనల్ ఎస్టేట్ అధికారుల తీరు మారకపోతే భారతీయ జనతా పార్టీ తరపున జి.ఎం ఆఫీస్ ముట్టడి చేస్తాంఅని అన్నారు.

# యువతకు స్ఫూర్తి...గ్రామీణ యువకుడి విజయ గాథ

వాస్తవం : హుస్నాబాద్

రైతు కష్టపడితే పంట పండించగలడు అనేది ఎంత నిజమో విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత స్థానాల్లో నిలబడగలడు, రాణించగలడు అనేది అంతే నిజం. ఫలితం ఆశించకు... పని చెయ్ అనే నానుడిని సాకారం చేశాడు ఓ యువకుడు. సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ విజయాన్ని సాధించడం కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. అలాంటి అరుదైన ప్రతిభావంతులలో ఒకరు కళ్లెపల్లి ప్రశాంత్. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ గ్రామీణ నేపథ్యంలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, తన కృషి, పట్టుదలతో అత్యున్నత విద్యార్హత అయిన డాక్టరేట్‌ను సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ప్రశాంత్ తన ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు పూర్తి చేశారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ విద్యపై ఆసక్తి తగ్గకుండా ఇంటర్మీడియట్ మరియు డిగ్రీని కూడా ప్రభుత్వ కళాశాలలోనే పూర్తి చేశారు. ముఖ్యంగా, ఇంటర్ మరియు డిగ్రీలో కళాశాల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం ద్వారా తన ప్రతిభను నిరూపించారు. తరువాత, రాజకీయ శాస్త్రంలో మాస్టర్స్ (ఎంఏ పొలిటికల్ సైన్స్)ను కాకతీయ విశ్వవిద్యాలయంలో అభ్యసించి గోల్డ్





మెడలిస్ట్ గా నిలిచారు. ఈ గోల్డ్ మెడల్‌ను రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా స్వీకరించడం ఆయనకు గర్వకారణంగా నిలిచింది. ఇది ఆయన విద్యా ప్రస్థానంలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది. అంతేకాకుండా, మాస్టర్స్ తరువాత ఎంసీజే(మాస్టర్ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్) కూడా పూర్తి చేసి తన పరిజ్ఞానాన్ని మరింత విస్తరించారు.పరిశోధనపై ఆసక్తితో ప్రశాంత్ పీహెచ్‌డీ ప్రవేశానికి దరఖాస్తు చేసుకుని, మొదటి ర్యాంక్ సాధించి సీటును పొందారు. రాజకీయ శాస్త్రంలో ఆయన చేపట్టిన పీహెచ్‌డీ పరిశోధన అంశం "ఇంపాక్ట్ ఆఫ్ రిజర్వేషన్ ఆన్ షెడ్యూల్ క్యాస్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ -- ఏ స్టడీ" అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. రాంచంద్రం పర్యవేక్షణలో కొనసాగింది.ఇప్పటి వరకు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్న ప్రశాంత్, తన పరిశోధనా ప్రతిభను విస్తరించారు. ప్రముఖ జర్నల్స్‌లో మొత్తం 8 పరిశోధనా వ్యాసాలను ప్రచురించడం ద్వారా అకాడమిక్ రంగంలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన న్యూ ఢిల్లీకి చెందిన ఐసిఎస్-ఎస్ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) సంస్థ కూడా ఆయనను ఎంపిక చేసింది. ఇది ఆయనకు జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గుర్తింపుగా నిలిచింది. ముఖ్యంగా, కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలోనే పీహెచ్‌డీ పూర్తి చేసి, 28 సంవత్సరాల లోపే డాక్టరేట్ సాధించడం విశేషం. ఈ విజయంతో ప్రశాంత్ యువతకు స్ఫూర్తిగా మారారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ఆయన, సామాజిక అవగాహనతో విద్యార్థి సంఘాలలో చురుకుగా పాల్గొని, స్టూడెంట్ యూనియన్ నాయకుడిగా కూడా సేవలందించారు.కళ్లెపల్లి ప్రశాంత్ విజయ గాథ కేవలం ఒక వ్యక్తిగత సాధన మాత్రమే కాదు, కష్టపడి చదివితే ఏ పరిస్థితుల్లోనైనా ఉన్నత స్థానాన్ని సాధించవచ్చని నిరూపించే ఉదాహరణ. ఆయన ప్రయాణం గ్రామీణ యువతకు ఆశాకిరణంగా నిలుస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిద్దాం.

# బాన్సువాడలో అంబలి కేంద్రం ప్రారంభం

**జొన్న అంబలి ఎండాకాలంలో ఉపశమనాన్ని ఇస్తుంది**
**జీర్ణ క్రియను పెంచుతుంది షుగర్**
**లేవల్స్ అదుపులో ఉంచుతుంది**
**రోగ నిరోధక శక్తిని అధికంగా ఇస్తుంది**



వాస్తవం : బాన్సువాడ
బాన్సువాడ పట్టణంలోని తడ్కోల్ చౌరస్తా సమీపంలో గిర్మ య్య కాంప్లెక్స్ వద్ద బుధవారం స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో జొన్న అంబలి తాగడం చాలా ఆరోగ్యకరమని ఆయన అన్నారు. ఇది మన సంప్రదాయ పానీయమని, శరీరాన్ని చల్లగా ఉంచే సహజ మార్గం అన్నారు. జొన్న అంబలి తాగడం వల్ల శరీరంలోని వేడి తగ్గుతుంది ఎండ వేడి వల్ల వచ్చే అలసట తగ్గుతుందని ఆయన అన్నారు. గత ఎన్నో ఏళ్లుగా గిర్మయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు నాగులగామ వెంకన్న గుప్త తాడ్కోల్ చౌరస్తా సమీపంలోని గిర్మయ్య కాంప్లెక్స్ వద్ద అంబలి కేంద్రాన్ని కొన్ని ఏళ్లుగా కొనసాగిస్తూ వస్తున్నారన్నారు పాదాచారులు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వారికి ఈ అంబలి కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంబలి తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపరచడంతో పాటు వేసవిలో ఎంతో ఉపశమనం కలుగుతుందని గ్యాస్ అజీర్ణం వంటి సమస్యను తగ్గిస్తుందన్నారు. రోజంతా శరీరానికి అవసరమైన ఎనర్జీని ఇస్తూ, చాలా ఉపయోగకరమని ఎండలో పనిచేసే వారికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. జొన్న అంబలి లో ఉండే పోషకాలు గుండెను పదిలంగా కాపాడుతుందని అన్నారు. జొన్న అంబలిలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల ఎక్కువసేపు ఆకలి కాకుండా ఎనర్జీని ఇస్తూ బరువు నియంత్రణలో ఉంటుందని అన్నారు. అంబలి వేసవిలో మంచి టానిక్ లా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్, కౌన్సిలర్లు గైక్వాడ్ రుక్మిణి, నగేష్, కాసుల రోహిత్, నాయకులు గురు వినయ్, మహమ్మద్ ఎజాజ్, నార్ల సురేష్ గుప్తా, హకీం, పాత రాజేశ్వర్, నాగులగామ నిఖిల్ గుప్తా, నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



వాస్తవం : తంగళ్లపల్లి
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని రామన్నపల్లి గ్రామంలో నూతన విద్యుత్తు ఉపకేంద్రం నిర్మించడానికి , స్థల పరిశీలన రాజన్న సిరిసిల్ల జిల్లా సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బిక్షపతి పరిశీలించారు. సూపరిండెంటి ఇంజనీర్ మాట్లాడుతూ, రామన్నపల్లి విద్యుత్ ఉపకేంద్రం పనులు త్వరలో ప్రారంభిస్తామని, ఈ విద్యుత్ ఉపకేంద్రం వలన రామన్నపల్లితోపాటు బద్దెనపల్లి, బస్వాపూర్, అంకుసాపూర్, రామోజీపేట మొదలగు గ్రామాలకు మెరుగైన విద్యుత్తు అందించగలమని తెలిపారు, ఈ ఉపకేంద్రం వలన ప్రస్తుతం ఉన్న నేరెళ్ల, లక్ష్మీపూర్ తంగళ్ళపల్లి ఉపకేంద్రాలకు రిలీఫ్ వస్తుందని తెలియజేశారు. స్థల పరిశీలనకు డివిజనల్ ఇంజనీర్ ఎన్. అంజయ్య, ఏడీఈ గోపీనాథ్, ఏఈ మధుకర్, గ్రామ సర్పంచ్ ఆత్మకూరి జ్యోతి అనిల్, ఉప సర్పంచ్ ఘనపురం శ్రీనివాస్, నాయకులు ఆత్మకూరి రంగయ్య గ్రామ రైతులు మొదలగువారు పాల్గొన్నారు.

# యువతకు 'పీఎం ఇంటర్న్‌షిప్' ఒక అద్భుత అవకాశం

**ఎల్కతుర్తి ఎంపీడీఓ విజయ్ కుమార్**



వాస్తవం : ఎల్కతుర్తి
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం' నిరుద్యోగ యువతకు ఒక వరం వంటిదని, దీనిని సద్వినియోగం చేసుకొని ఉపాధి రంగంలో మెరుగైన అవకాశాలు పొందాలని ఎల్కతుర్తి ఎంపీడీఓ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ పథకానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలుఅర్హతలు: 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారితో పాటు డిగ్రీ, బీటెక్, ఎం.టెక్ ఉత్తీర్ణులైన వారు ఈ పథకానికి అర్హులు.శిక్షణ కాలం: ఇంటర్న్‌షిప్ కాలపరిమితి 6 నెలల నుండి 9 నెలల వరకు ఉంటుంది.?ప్రయోజనాలు: ప్రముఖ కంపెనీలలో పని అనుభవంతో పాటు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ పథకం దోహదపడుతుంది. వ్యాపార, పారిశ్రామిక రంగాలలో మెలకువలు నేర్చుకోవడానికి ఇది మంచి వేదిక.దరఖాస్తు విధానం: అర్హులైన యువత తమ మొబైల్ నంబర్ ద్వారా అధికారిక పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలి. అందుబాటులో ఉన్న ఇంటర్న్‌షిప్ అవకాశాలను పరిశీలించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నంబర్: 1800-116-090 ను సంప్రదించాలని ఎంపీడీఓ విజయ్ కుమార్ కోరారు. గ్రామీణ ప్రాంత యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

**శివ ఏర్పాటు చేసిన చలివేంద్రంని ప్రారంభించిన**
**మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ కార్పొరేటర్**



వాస్తవం : జూబ్లీహిల్స్
శ్రీనగర్ కాలనీ డివిజన్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎల్లారెడ్డి గూడా స్థానికుడు, శివ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడ లో గత 14 సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. ఆనవాయితీ లో భాగంగా ఈ సంవత్సరం(2026) ఎల్లారెడ్డి గూడ ప్రధాన కూడలి వద్ద బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శివ ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు వెంగళరావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేదీప్యవిజయ్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని కొన్ని డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్.అంబేద్కర్,మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష



వాస్తవం : రామగిరి
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి,మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని,అందుకు కావలసిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి,14 వ తేదీన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించనున్న జయంతి వేడుకలలో భాగంగా రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే వేడుకల ఏర్పాట్లపై బుధవారం జి.యం.కార్యాలయం నందు నిర్వాహక కమిటీ సభ్యులు,ఎస్.సి,ఎస్.టి,బి.సి, ఒబిసి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు,సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ వేడుకలకు అధికారులు,ఉద్యోగులు,కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి,ఎస్వో టుజియం బి.వి.సత్య నారాయణ, అధికారులు బి.టి.మురళీ కృష్ణ,ఐలయ్య,సునీల్ ప్రసాద్, మనోజ్,షబ్బీరుద్దీన్,కోల శ్రీనివాస్,ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్,ఎస్టీ లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్,ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్,ఎ.బాల అంకూస్,కిషన్ నాయక్,బిక్ష నాయక్,రాజేష్ కుమార్, రమేష్,రాజన్న,బి.సి,ఒబిసి ఉద్యోగుల సంఘం సభ్యులు నాగెల్లి సాంబయ్య,కిషన్,మహేందర్,బెల్లం శ్రీనివాస్,జి.శ్రీనివాస్,వివిధ గనుల సంక్షేమ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆరోపణలు అవాస్తవం

వాస్తవం : హుస్నాబాద్
నా ఎదుగుదలను జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు నాపై కక్ష కట్టి ఆరోపణలు చేస్తున్నారని, అవన్నీ అవాస్తవమని సముద్రాల గ్రామ ఉపసర్పంచ్ సింగరయ్య తెలిపారు. ప్రోటోకాల్ పాటించలేదని ప్రశ్నించిన కారణంగా దీనిని జీర్ణించుకోలేని నాయకులు ఈ సమస్యను జటిలం చేసి సాగదీస్తున్నారని ఆరోపించారు. గ్రామసభలో వేల్పుల బాలవ్వ గతంలో సముద్రాల గ్రామైక్య సంఘం తేజ వివోలో కార్యదర్శిగా పనిచేసింది. అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ గా పోటీ చేసి ఓడిపోయింది. తిరిగి అదే పోస్టులో కొనసాగుతానని గ్రామసభలో ఆమె అడగగా వేరే వారిని నియమించామని గ్రామ ఉపసర్పంచ్ గా చెప్పానే తప్ప దూషించడం గాని, అగౌరవంగా మాట్లాడడం గాని చేయలేదని చెప్పారు. నాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఖండించారు.

# ఇబ్బందులు తలెత్తకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

వాస్తవం : హుస్నాబాద్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలని బీఏస్పీ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ గౌడ్ సంబంధిత అధికారులను కోరారు. పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం ఇల్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈలను కోరారు. 2020 సంవత్సరం తర్వాత లేఅవుట్ లేకుండా అనధికార వెంచర్లలో పర్మిషన్లు ఇవ్వద్దని ప్రభుత్వం స్పష్టంగా జీవో తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అనధికార లే ఔట్లలో ఇందిరమ్మ ఇండ్లకు పర్మిషన్ ఇవ్వడం వల్ల ప్లాట్ కొనుగోలుదారుల మధ్య కొలతలలో వ్యత్యాసం ఉండడంతో గొడవలు జరిగే ఆస్కారం ఉందన్నారు. ఆరేపల్లి వద్ద 860 ఏ సర్వే నంబర్ లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కొలతల్లో తేడా ఉంటే సర్వేయర్ తో కొలిపించుకొని హద్దులు నిర్ణయించిన తర్వాతనే పర్మిషన్ ఇవ్వాలన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యుడు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాంటి సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రదేశాల్లో సెట్ బ్యాక్ లేకుండానే నిర్మిస్తున్నారని, భవిష్యత్తులో డ్రైనేజీ, రోడ్ల విషయంలో లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ పర్మిషన్ ఇచ్చి లబ్ధిదారులకు ఎటువంటి సమస్య లేకుండా చేయాలన్నారు.





# తాగునీటి సమస్యల నివారణకు చర్యలు

వాస్తవం :దౌల్తాబాద్

ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్ అన్నారు. దౌల్తాబాద్ మండలం దీపాయంపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా గ్రామంలోని నీటి వనరుల వద్ద ఏర్పాటు చేసిన 3-ఫేస్ మోటార్‌ను మరమ్మతు చేయించి సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. వేసవి కాలంలో నీటి అవసరం పెరిగే అవకాశముండటంతో ముందుగానే మోటార్ మరమ్మతులు చేపట్టడం ద్వారా నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ తరఫున నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని చెప్పారు. అవసరమైన చోట్ల మరమ్మతులు, నిర్వహణ పనులు చేపట్టి నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో ప్రతి ఇంటికి సరిపడా నీరు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, గ్రామ ప్రజలు కూడా నీటిని వృథా చేయకుండా ఆదా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మస్కురి శ్రీశైలం, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జాగృతి సభ్యుడి కుటుంబాన్ని పరామర్శించిన జాగృతి అధ్యక్షురాలు కవిత

### గజ్వేల్‌లో పర్యటన
### ప్రమాదంలో గాయపడిన నందినికి పరామర్శ
### ఏప్రిల్ 25న కీలక రాజకీయ ప్రకటన
### కొత్త రాజకీయ శక్తిగా అవతరణ సంకేతాలు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

తెలంగాణలో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ప్రజల ఆకాంక్షల మేరకు కొత్త రాజకీయ శక్తిగా అవతరించబోతున్నాం అని సామాజిక తెలంగాణ సాధనే మా లక్ష్యం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బుధవారం ఆమె పర్యటించారు. ముందుగా తన చిన్ననాటి స్నేహితురాలి కుమారుడి వివాహానికి హాజరైన అనంతరం తెలంగాణ జాగృతి స్టేట్ సోషల్ మీడియా సభ్యుడు సుదర్శన్ గౌడ్ సతీమణి నందిని ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆమెను పరామర్శించేందుకు కవిత నేరుగా వారి నివాసానికి వెళ్లి నందిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో చోటుచేసుకోబోతున్న పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.కేవలం అధికారం కోసం కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా తమ రాజకీయ ప్రయాణం కొనసాగుతుందని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఏప్రిల్ 25న జరగబోయే ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశను నిర్దేశిస్తుందని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక జాగృతి నాయకులు, సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులు, గైనిబైటి నాగరాజు గౌడ్, బండ మహేందర్ గౌడ్, ప్యాటా అశోక్, కనకసేన, గజ్వేల్ జాగృతి సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధే లక్ష్యం



వాస్తవం : దౌల్తాబాద్

ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలంలోని సూరంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి, శౌరిపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి, మాచిన్‌పల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణంతో పాటు సీసీ రోడ్డు, పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో రోడ్లు, విద్యా సంస్థలు, అంగన్వాడీ భవనాలు వంటి మౌలిక వసతులు మెరుగుపడితే గ్రామ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సూరంపల్లి సర్పంచ్ స్వప్న స్వామి, మల్లేశంపల్లి--శౌరిపూర్ సర్పంచ్ జక్కు యశోద, మాచిన్‌పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, తిరుమలాపూర్ సర్పంచ్ బండారు లాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి నరసింహులు, కృష్ణ, బొల్లం రాజేష్, సాయిలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వి.టి.సి సెంటర్‌లో నేత్రదానం పై అవగాహన సదస్సు




### నేత్రదానం మరణానంతరం కూడా వెలుగు పంచే మహత్తర సేవ
### లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి

వాస్తవం:రామగిరి

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సింగరేణి వి.టి.సి సెంటర్‌లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ దానం పై అవగాహన సదస్సు నిర్వహించారు.సింగరేణి వి.టి.సి సెంటర్‌లో ఐటీఐ అప్రెంటిస్ ట్రైనింగ్ పొందుతున్న అభ్యర్థులకు నేత్రదానం ప్రాముఖ్యత,దాని ద్వారా సమాజానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ వెంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ,నేత్రదానం అత్యంత మహత్తరమైన దానం అని,మనం మరణానంతరం కూడా మరో వ్యక్తికి చూపు ఇవ్వగలిగే గొప్ప సేవ ఇదేనని అన్నారు.ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని,సమాజంలో అవగాహన పెంచడం మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి,మాజీ జడ్పీటీసి గంట వెంకటరమణారెడ్డి,సలహాదారు నూక రమేష్,అప్రెంటిస్ ట్రైనింగ్ సెంటర్ ఫ్యాకల్టీ సాంబయ్య పాల్గొన్నారు.ట్రైనింగ్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

## మహిళల అభివృద్ధికి పథకాలు అమలు
## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీ టీచర్ లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటి వరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పగడ్బందీగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని



హెచ్చరించారు. గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు ఇందులో భాగంగా త్వరలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి ఇంటితో అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు వివోఏ భవనాలు జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తు చేశారు. 60 ఏళ్ల వయసు దాటిన మహిళలందరికీ మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పిస్తుందని వివరించారు. అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, నూతన కుటుంబ సభ్యుల వివరాలు రేషన్ కార్డులో నమోదు చేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి ఏడాది 14,650 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇల్లు పేద సొంతింటి కల నిజం చేయడమే కాకుండా వివిధ వృత్తుల వారికి ఎందరికో ఉపాధిని కల్పిస్తుందని పేర్కొన్నారు. త్వరలో నూతన పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని వివరించారు. గర్భిణుల వివరాలు ఆసుపత్రుల్లో నమోదు కావాలని వారికి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు సమన్వయంతో మహిళలకు సేవలు అందించాలని, పోషకాహారం పక్కాగా పంపిణీ చేయాలని సూచించారు. పోషకాహారం పై మహిళలకు, గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పిస్తూనే అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మందులను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. పిల్లలకు బాలింతలు తల్లిపాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లో అంగన్ వాడీ కేంద్రాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలలతో సమానంగా బాలికల జననాలు నమోదు అయ్యేలా సహకరించాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతమైన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపా రెడ్డి,వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణ

వాస్తవం : దౌల్తాబాద్

గ్రామాల్లో నేరాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ సర్పంచ్లు, ఉప సర్పంచ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టడంలో సులభతరం అవుతుందని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అనుమానాస్పద కదలికలను సులభంగా గుర్తించి, చోరీలు, ఇతర నేరాలను నివారించవచ్చన్నారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు



నిర్వహిస్తున్న సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర మెగా జాబ్ మేళా వివరాలను సర్పంచ్లకు తెలిపారు. యువతను ఈ జాబ్ మేళాలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. ప్రజలతో పోలీసుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడానికి చేపడుతున్న మన ఊరు -- మన పోలీస్ కార్యక్రమం లక్ష్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి



వాస్తవం : తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపాలిటీని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి, ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్, ఆర్డిఓ వేణుమాధవ్ రావ్ లకు పోస్ట్ ద్వారా, తిరుమలగిరి మండల తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ త్వరలో కేంద్రప్రభుత్వం చేయబోతున్న డి లిమిటేషన్ ద్వారా తిరుమలగిరి మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల జనసేన పార్టీ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్, గిలకత్తుల వెంకన్న గౌడ్, గంట లక్ష్మణ్, మల్లెపాక అనిల్,మద్దెల దీప్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం దొంగిలించిన వ్యక్తి రిమాండ్‌కు తరలింపు

వాస్తవం : చందుర్తి

మాయ మాటలు చెప్పి ద్విచక్ర వాహనం దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం...చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పీసరి నాగరాజు ఇంటి వద్దకు గత సంవత్సరం సెప్టెంబర్ 19 తేదీన గుర్తుతెలియని వ్యక్తి వచ్చి తను భార్య పిల్లలతో బైక్ మీద వెళుతుండగా మధ్యలో పెట్రోల్ అయిపోయిందని, పెట్రోల్ తెచ్చుకోవడానికి బైక్ ఇవ్వమని మాయ మాటలు చెప్పి అడగడంతో విషయం నమ్మిన పిసరి నాగరాజు తన యొక్క ప్యాషన్ ప్రోద్విచక్ర వాహనం ఇవ్వగా ఆ వ్యక్తి బైకుని దొంగిలించుకొని వెళ్ళినాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా ,దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ద్వారా నేరస్తుడిని గుర్తించి బుధవారం దొంగలించబడిన బైకుని పంచుల సమక్షంలో సీజ్



చేసి నేరస్తుడైన భూక్యా కృష్ణ రాథోడ్ ని అదుపులోకి తీసుకొని రిమాండ్ కి పంపినట్లు తెలిపారు. ఈ కేసు చే చేధించడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్, కాదాసు రవి, ఎండి సమీర్ లను ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఇవి నేర పరిశోధనలో ఎంతో కీలకమని ఎస్ఐ పేర్కొన్నారు.